క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో బీరప్ప ఉత్సవాలు



తాడూరు: మండలంలోని సిర్సవాడలో గురువారం బీరప్ప స్వామి ఉత్సవాలను నిర్వహించారు. మహిళలంతా పసుపు చల్లుకుని ఉత్సాహంతో బీరప్ప స్వామిని కొలిచారు. ఒక తెగకు చెందిన కులస్తులు ఐదు రోజుల పాటు గ్రామంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు ఉత్సవాలలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ గణిత దినోత్సవం



అచ్చంపేట రూరల్: మండలంలోని నడింపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంచ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత బోధనలో ఉపయోగపడే బోధన అభ్యసన సామాగ్రి, ఐఎల్‌ఎంల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థుల చేత గ్రీకు అక్షరం 'పై' ఆకారంలో మానవహారం ఏర్పాటు చేశారు. గణిత ప్రాధాన్యాన్ని ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సామ్యా నాయక్, ఉపాధ్యాయుడు శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనోత్సవాలు

బల్మూర్: మండలంలోని రామాజిపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు గణపతిపూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం, యాగశాలప్రవేశం, పంచగవ్యశేశనం, అఖండ దీప స్థాపనతో పాటు మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈనెల 16న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలబిల్లులు సకాలంలో చెల్లించాలి

కల్వకుర్తి: పాడిరైతులకు ప్రభుత్వము ద్వారా నడిచే విజయడైయిరీలకు పాలుపోసే వారికి సకాలంలో డబ్బులు చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో పాడిరైతులు శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డిలు విలేకరులతో మాట్లాడారు. పాలబిల్లులు సకాలంలో జమ చేయకపోవడంతో పాడిరైతులు ఇబ్బందు పడుతున్నారన్నారు. ఈ ఏడాది జనవరి 16వ తేదీ నుంచి మార్చి వరకు పాలబిల్లులు ఇవ్వలేదన్నారు. పశువులకు దాణా కొనలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న విజయడెయిరీ యాజమాన్యం స్పందించి పాలబిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో పాడి రైతులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్, రాంరెడ్డి, వీరయ్య, శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు అన్నదానం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఆర్టీసీ ప్రయాణికులకు లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రమేశ్‌బాబు పెళ్లి రోజు సందర్భంగా 400 మందికి అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. కల్మిచర్ల రమేశ్, శ్రీధర్, శ్రీనివాస్, తర్నికల్ శ్రీనివాస్, గణేష్, రవిగౌడ్, ప్రకాశ్, రాఘవేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

కొల్లాపూర్: పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో గురువారం ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించారు. ఐదు వాహనాలకు రూ.70,600 వేల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారిణి గాయత్రి తెలిపారు. ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

తైబజారు వేలం పాట వాయిదా

కొల్లాపూర్: తైబజారు వేలం పాటను అనివార్య కారణాల వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 16న వేలం పాటు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

మెస్ ప్రారంభించాలి

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాలలో మెస్ ప్రారంభించాలని బీఆర్‌ఎస్‌వీ సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం కళాశాలలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల ప్రారంభం అయిన నాటి నుంచి మెస్ సౌకర్యం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు. నాయకులు బత్తిని రాము, దాసు, యూసూఫ్, భరత్‌యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగా మంత్రాలమ్మ సిడె

● భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిట



అమ్మవారిని దర్శించుకుంటున్న గ్రామస్తులు



సిడెను తిలకిస్తున్న భక్తులు

కోడేరు: మండలంలోని జనుంపల్లి శివారులో వెలిసిన గంగా మంత్రాలమ్మ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సిడె కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కర్రకు పర్లగొర్ల వంశస్తుడైన రాములును తాడుతో కట్టి ఒక్కసారి గుడి చుట్టూ తిప్పారు. సిడెను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మావారికి బోనాలతో మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కోళ్లు, పొట్టేలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈనెల 24న చివరిరోజు పూజ కార్యక్రమం నిర్వహిస్తునట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ కురుమూర్తి, ఏఐస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న భక్తులు



జాతరకు భారీగా తరలివచ్చిన జనం

ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్య సాధన



బల్మూరులో మాట్లాడుతున్న ఎస్ఐ బాల్‌రాజు

బల్మూర్: ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్య సాధన సాధ్యమని ఎస్ఐ బాల్‌రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, హెచ్‌ఎంలు రాంసింగ్, ఇంద్రసేనారెడ్డి, అరవింద్‌రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, భాగ్యరేఖ, శ్రీనివాసులు, మహేశ్వరీ, సురేందర్‌గౌడ్, సుజాత, శ్యామలగౌరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడూరు: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని బాగా చదివి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఐతోలు ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరయ్యారు. హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు అవరేందర్ రావు మాట్లాడారు. విద్యార్థి జీవితంలో పదోతరగతి కీలమన్నారు. విద్యార్థులకు హాల్‌టికెట్లు, ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఉపాధ్యాయులు, వెంకటస్వామి, హరిలాల్, కోట్యా, తూల్యా, సంపూర్ణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



సీఎంను సన్మానిస్తున్న రామకృష్ణ తదితరులు

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలపడంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యాకమిటీ చైర్మన్ శ్యాంసుందర్, జూలూరు రమేశ్ బాబు, రవికుమార్, కల్మిచర్ల రమేశ్, జగదీశ్వర్, శ్రీధర్, ఆంజనేయులు, రాజయ్య, సురేష్, శ్రీరాములు, రమేశ్ తదితరులతో పాటు జిల్లా ముఖ్యనాయకులు ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



వంగూరు మండలం రంగాపూర్ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వంగూరు: మండలం రంగాపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లింగాల: ముదిరాజుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలో ముదిరాజులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొండమోని సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండల గౌరవ అధ్యక్షుడు చౌడమోని లక్ష్మయ్య, సైదులు, శివ, శాంతయ్య, ప్రవీణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కార్ల్‌మార్క్స్‌కు నివాళి



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: సమసమాజ నిర్మాణ సిద్ధాంతకర్త కార్ల్‌మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం బాల్‌నర్సింహ అన్నారు. గురువారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ 141వ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్‌జీ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, అధ్యక్షుడు మధుగౌడ్, కార్యదర్శి కపిలవాయి గోపిచారి, రామస్వామి, కొత్త శేఖర్, సత్యనారాయణ, సురేష్, నర్సింహ, శివరాం, వెంకటయ్య, నరేందర్ రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో అర్థికవేత్త కార్ల్‌మార్క్స్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం మార్క్స్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు సాధిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, సురేందర్, రాజు, భైరవ, శివ, చందు, రాము తదితరులున్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్, జిల్లా నాయకులు శంకర్ నాయక్, సీపీఐ జిల్లా నాయకుడు అడ్వకేట్ మల్లేష్, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి



మాట్లాడుతున్న కార్మికులు

తెలకపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుడిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేశ్ డిమాండ్ చేశారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో కార్మికులు ఫిర్యాదు చేశారు. రాకొండలో కార్మికుడిగా పనిచేస్తున్న కారోబార్ బాలరాజుపై అకారణంగా కొట్టి కృష్ణయ్య దాడి చేసి విధులకు ఆటంకం కలిగించారని వివరించారు. చర్యలు తీసుకోనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు ఎండీ సైదులు, కార్యదర్శి లింగస్వామి, మండల నాయకులు సతీష్, వెంకటేష్, రాములు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం గొల్లకురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర నాయకులు శివప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కురుమ యాదవులకు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కురుమలు 40 లక్షల జనాభా కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ

చారకొండ: నర్సరీల నిర్వహణ, సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని జూపల్లిలో నర్సరీని గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉపాధి పనుల జరిగే ప్రదేశాలో పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, ఎఫ్ఏ లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతం, కార్యదర్శి పుల్జాల బాలీశ్వర్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహిళా దివ్యాంగుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అచ్చంపేట రూరల్: ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం సిద్దాపూర్ పోలీసులు ఐనోల్ ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకున్నారు. ఎస్ఐ పవన్‌కుమార్ వివరాల ప్రకారం ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు పరిసరాల దుందుబీ వాగు నుంచి ట్రాక్టర్ డ్రైవర్ మహేష్ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన ఎత్తపు మల్లేష్ ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గురువారం పోలీసులు పట్టుకున్నారు. బ్లూకోర్టు స్టాఫ్ ఇచ్చిన సమాచారం మేరకు గురుకుల పాఠశాల సమీపంలో ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసి మల్లేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

స్కూటీని ఢీకొన్న కారు: ఒకరికి తీవ్ర గాయాలు

బల్మూర్: మండలంలోని కొండనాగుల సమీపంలోని దొంతికుంట ఎదుట గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ బాల్‌రాజు వివరాల ప్రకారం కొండనాగుల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్న రామావత్ బాల్యా విధులు ముగించుకొని స్కూటీపై అచ్చంపేట వైపుకు వెళ్తున్నాడు. అచ్చంపేట నుంచి లింగాల వైపు ఎదురుగా వస్తున్న కారు స్కూటీని ఢీకొన్నది. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న బాల్యాకు తీవ్రగాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. బాధిత కుటుంబసభ్యుడు కొర్ర హన్మంత్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ నజీర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

ఊర్కొండ: మండలంలోని ఊరుకొండ పేట పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలను గురువారం ఏర్పాటు చేశారు. పాఠశాల నిధుల నుంచి రూ. 35వేలు వెచ్చించి మొత్తం ఏడు సీసీ కెమెరాలను అమర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల పర్యవేక్షణ కోసం ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.

ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దాం



కొల్లాపూర్‌లో సమావేశమైన బీజేపీ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 16న నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని గురువారం కొల్లాపూర్, అమ్రాబాద్, కల్వకుర్తి, వంగూరు, వెల్దండ, ఊర్కొండ, తెలకపల్లి, లింగాలలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయసంకల్ప సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, కేతూరి నారాయణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ, బండెల రామచంద్రారెడ్డి, వంగూరు మండల అధ్యక్షులు భాస్కర్, బీజేపీ కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, ఊర్కొండ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు, తెలకపల్లి మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్రాచారి, అచ్చంపేటలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సోలంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

కల్వకురి టౌన్: అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని నాగర్‌కర్నూల్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు రమేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్‌లు కార్యకర్తలకు అన్నారు. గురువారం పట్టణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన డోర్ టూ డోర్ క్యాంపెయినింగ్ నిర్వహిస్తోందని ఇందులో పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి ప్రథమస్థానంలో నిలిచేలా చూడాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. సమావేశంలో యూత కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు శేఖర్, చంద్రకాంత్, నాయకులు బాలరాజు, దళపతి, శ్రీనివాస్, జావిద్, సురేష్, సైదులు, రుత్విక్‌లు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ



తాడూరులో మస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

లింగాల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ ఆంజనేయులు సిబ్బందికి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పనుల అమలుపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి కూలీ పనులకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి రోజు కూలీల హాజరు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వేసవి కాలం కావడంతో గ్రామాలలో తాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. నర్సరీలలో మొక్కలు పూర్తి స్థాయిలో పెరిగే విధంగా చూడాలని కోరారు. పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీఓ కర్ణనాయక్, ఏపీఓ ఇమాంఅలీ, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో కొనసాగుతున్న ఈజీఎస్ పనులను ఎంపీడీఓ లక్ష్మణ్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీల మస్టర్లను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్ట్యా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, ఈసీ కుర్మారెడ్డి, టీఏ ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి తులసీరాం, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య ఉన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



వంగూరులో ప్యాడ్లను అందజేస్తున్న ఎస్ఐ

వంగూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ మహేందర్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డుల అందజేత..

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్లాస్‌మెట్ క్లబ్, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లాస్‌రూం బోర్డులను గురువారం అందజేశారు. పాఠశాలలోని 8,9,10వ తరగతి విద్యార్థులకు గణిత పరీక్షలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు, క్లాస్‌మెట్ క్లబ్ అధ్యక్షులు రాఘవేందర్, అశోక్, రవి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేయాలని అఖిల భారత కిసాన్ సభ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణాలు మాఫీ చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల రామయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల బోధన



కొల్లాపూర్‌లో బహుమతులు అందజేస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు



పెద్దకొత్తపల్లి చెంచుగూడెం పాఠశాలలో..

కొల్లాపూర్: పట్టణంలోని సరస్వతీ శిశుమందిరంలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణ, బోధనతో ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వసుంధర, కాశీపురం మహేష్, రాంప్రసాద్, నరేందర్‌రెడ్డి, కట్టా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

తాడూరు: మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: చెంచుగూడెం ప్రాథమిక పాఠశాలలో డీఈఓగా చందు, ఎంఈఓగా శివ, హెచ్‌ఎంగా ఉమాదేవి, పీఈటీగా రేవంతు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు హేమకుమార్, ఉపాధ్యాయులు శివపార్వతి, శ్రీశైలం, అరుణ పాల్గొన్నారు.

పాపగల్‌లో బోరు డ్రిల్లింగ్

తాడూరు: మండలంలోని పాపగల్‌లో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలు మంజూరు చేసిన ఎస్‌ఎఫ్‌డీ నిధుల ద్వారా బోరు డ్రిల్లింగ్ చేశామని మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీటీసీ రమేశ్‌లు తెలిపారు. బోరులో నీరు పుష్కలంగా వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



గ్లాకోమా వారోత్సవాల ర్యాలీ

తెలకపల్లి: ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం, ఉప కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరు 6 నెలలకు ఒక సారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కంటి వైద్యులు డాక్టర్ శ్రావ్య, ప్రేమ్‌కుమార్, కే రాజు, వెంకటేష్, ఆంజనేయులు, శేఖర్, భాస్కర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

